గంజాయితో వ్యక్తి అరెస్టు

నిందితుడిని అరెస్టు చేసిన సిఐ విజయకుమార్

టెక్కలి రూరల్ : టెక్కలి రైల్వేస్టేషన్ సమీపంలో శంబాన వీధి వద్ద టెక్కలి పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నామని, ఈ సమయంలో బీహార్ రాష్ట్రం పుర్నియా జిల్లా బాలుతోలాకు చెందిన మహమ్మద్ అక్రమంగా గంజాయి తరలిస్తుంగా పట్టుకున్నామని సిఐ అంబటి విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని శనివారం విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఆయన వద్ద నుంచి 640 గ్రాముల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ... పట్టుబడ్డారని అన్నారు. మహమ్మద్ జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్‌లో పనులు చేస్తున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు, గంజాయి సేవించడానికి బానిసయ్యారని అన్నారు. ఆయన గంజాయిని సేవించేందుకు హైదరాబాద్ వెళ్తున్నారని అన్నారు.

ఉత్సాహంగా...ఉత్తేజంగా

ఫొటో: మాట్లాడుతున్న నర్సింగరావు

- సోంపేటలో ఘనంగా ప్రారంభమైన సిఐటియు మహాసభలు
- పని గంటల పెంపు చట్టాన్ని రద్దు చేయాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

సిఐటియు 12వ మహాసభలు ఉత్సాహంగా ఉత్తేజంగా ప్రారంభమయ్యాయి. సోంపేటలోని విజికె మూర్తి నగర్ (శైలజ కళ్యాణ మండపం)లోని ఎం.వి.సత్యనారయణ ప్రాంగణంలో మొదటి రోజైన శనివారం ఘనంగా మొదలయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రతినిధులతో ప్రాంగణం కళకళలాడింది. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు సూరయ్య జెండాను ఆవిష్కరించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు చేసిన ప్రారంభోపన్యాసంతో మొదటి రోజు సభ ప్రారంభమయ్యింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. ప్రతినిధులంతా మండలాలు వారీ, రంగాలు వారీగా చర్చించారు.

ప్రజాశక్తి- సోంపేట

సిఐటియు మహాసభల సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎనిమిది నుంచి 13 గంటలకు పెంచుతూ చేసిన చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తోందని విమర్శించారు. కార్మికవర్గం అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగ లేబర్ కోడ్లుగా మార్చేసిందని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైల్వే, ఇన్సూరెన్స్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. దేశంలోని పోర్టులన్నింటినీ అదానీకి అప్పగిస్తున్నారన్నారని చెప్పారు. పరిశ్రమల యజమానుల లాభాలు పెరుగుతున్నా, కార్మికుల నిజ వేతనాలు పెరగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడి, దోపిడీ తీవ్రత పెరిగిందన్నారు. ప్రభుత్వ భూములను ఎకరా 99 పైసలు చొప్పున టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచి పెడుతోందని విమర్శించారు. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, తదితర స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, విద్య, వైద్య రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

కార్మికుల పక్షాన రాజీ లేని పోరాటం

సిఐటియు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. సిఐటియు మాదిరిగా ఉద్యోగులు, కార్మికుల పక్షాన దేశవ్యాప్తంగా పోరాడే సంఘం మరొకటి లేదన్నారు. ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజం కోసం, స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో 1970 లో ఐక్యత, పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు అనేక చారిత్రాత్మక ఉద్యమాలకు వేదిక అయ్యిందని గుర్తు చేశారు. సోషలిజం ద్వారానే అందరికీ ఉపాధి, హక్కులు, సమానత్వం వస్తుందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో జీడి కార్మికులు, రైస్ మిల్లు కార్మికులు, హమాలీలు తీవ్రమైన శ్రమ దోపిడీకి, ఆర్థిక దోపిడీకీ గురవుతున్నారన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ బోనస్, గ్రాట్యూటీ వంటి కార్మిక చట్టాలను యాజమాన్యాలు అమలు చేయడం లేదని, కార్మికులు భద్రత లేకుండా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాసీలకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు సాగించిన తీవ్ర పోరాటాల వల్లే మోడీ ప్రభుత్వం దిగొచ్చి నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో కార్మికులు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.

అమరులకు నివాళ్లు

మహాసభల సందర్భంగా తొలుత సిఐటియు జెండాను సీనియర్ నాయకులు కె.సూరయ్య ఆవిష్కరించారు. అనంతరం రెడ్డీస్ లేబరేటరీస్ కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేసిన కీర్తిశేషులు సీతారాం ఏచూరి, జిల్లా సిఐటియు నాయకులు వి.జె.కె.మూర్తి, కొల్లి సత్యనారాయణ, ఎం.వి.సత్యనారాయణ దొర చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

తొలి రోజు పలు తీర్మానాలు

మహాసభల సందర్భంగా తొలి రోజు పలు తీర్మానాలు చేశారు. కార్మికుల పని గంటలను ఎనిమిది నుంచి 13 గంటలకు పెంచుతూ టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలంటూ తీర్మానించారు. జీడి కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలన్న తీర్మానానికి అంతా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు డి.గోవిందరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, అల్లు మహాలక్ష్మి, ఎం.ఆదినారాయణమూర్తి, జిల్లా కార్యదర్శులు సంగారు లక్ష్మీనారాయణ, ఎన్.గణపతి, ఎన్.వి.రమణ, డి.సుధ, బి.ఉత్తర, బండారు మురళి, జి.అమరావతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ర్యాలీ, బహిరంగ సభ

మహాసభల సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు సోంపేట తిరుమల ధీవార్ నుంచి గాంధీ మండపం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం బహిరంగ సభ జరగనుంది. బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించనున్నారు.

సిఐటియు పతాకం ఆవిష్కరిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

'ఆటో డ్రైవర్ల సేవలో'తో ఆర్థిక ఊతం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకునేందుకు ఆటో డ్రైవర్ల సేవలో ప్రభుత్వ పథకాన్ని అమలు చేస్తుందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలో ఆటోడ్రైవర్ల సేవ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి శనివారం ప్రారంభించారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని బలగ కూడలి నుంచి నగరంలోని పలు కూడళ్ల మీదుగా ఎన్‌టిఆర్ మున్సిపల్ మైదానం వరకు ఆటో ర్యాలీలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ యూనిఫామ్‌తో కేంద్ర మంత్రి ఆటో నడిపారు. అనంతరం మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమం అత్యంత సంతృప్తికరమైన అని స్పష్టం చేశారు. దసరా, దీపావళి పండగల మధ్య ఆటోడ్రైవర్లకు కూటమి సర్కారు మరో పండగ తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో.. ఎన్నికల ముందు ప్రజల్లోకి వెళ్లే ముందు స్త్రీ శక్తి పథకం హామీ అమలు చేశామన్నారు. ఆనాడే ఆటో సోదరుల కష్టాలు గుర్తించి ఈ కార్యక్రమం ఆలోచన చేశామని స్పష్టం చేశారు. స్త్రీశక్తి వల్ల మహిళల్లో ఆనందం వస్తున్నా.. ఒక ప్రయాణం ఫలవంతం అవ్వాలంటే చివరికి ఆటో ప్రయాణంతోనే పరిపూర్ణం అవుతుందని అన్నారు. జిల్లాలో 13887 మంది ఆటో డ్రైవర్లకు రూ.20.83 కోట్లు అందించామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సాయిప్రత్యూష, కూటమి నాయకులు పి.ఎం.జె.బాబు, మాదారపు వెంకటేష్, పైడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపు మార్పునకు శ్రీకారం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ట్రాక్టర్‌ను నడుపుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం సిటీ: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నెక్స్ట్ జనరేషన్' సంస్కరణల్లో భాగంగా అమలులోకి వచ్చిన జిఎస్‌టి 2.0 మార్పునకు శ్రీకారం చుట్టనుందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలో 50 ట్రాక్టర్లతో శనివారం నిర్వహించిన జిఎస్‌సి ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన స్వయంగా నగరవీధుల్లో కలెక్టర్, జెసిలతో కలసి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఆర్ట్స్ కళాశాలకు చేరుకున్నారు. అక్కడే మైదానంలో ఏర్పాటు చేసిన రావణ దహనకాండ సందర్భంగా భారీ ఎత్తున చేరుకున్న ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 15న ఎర్రకోటపై ఇచ్చిన హామీ మేరకు జిఎస్‌సి స్లాబ్‌లను కేవలం 5, 12 శాతాలకు తగ్గించారని అన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటన

ఇచ్ఛాపురం : రైతులతో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

హిరమండలం : మండలంలోని తుంగతంపరలో గండి పడిన ప్రదేశాన్ని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాకయుడు పర్యటించారు. అక్కడ సాగు భూములు, రహదారులు, ప్రజల ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. పంట నష్టంపై స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై ఇబ్బందికి గల కారణాలను సమీక్షించారు. పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నది పరీవాహక ప్రాంతాల్లో గట్లు బలహీనంగా ఉన్నచోట వాటిని పటిష్ఠం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టిడిపి నాయకులు మామిడి సాయి గణేష్, అరవల రవీంద్ర పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: వాయగుండం ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలు కారణంగా మండలంలో పలు ప్రాంతాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపిపి బొర పుష్ప శనివారం ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. నీటి ముంపునకు ఇన్నీసుపేట, తులసుగాం, ధర్మాపురం గ్రామాల్లో పర్యటించి బాధిత రైతులతో మాట్లాడి నీరు తగ్గిన తర్వాత జరిగిన నష్టం గురించి పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.మోహనరావు, దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ఇసురు తులసీరామ్, వలసయ్య, బాకరాజు, ఇసురు యాదవరెడ్డి, పరుశురాం పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని వసప, మకవరం, కుద్దిగాం, పొన్నుటూరు నీటి మునిగిన పొలాలను వ్యవసాయశాఖ జెడి త్రినాథస్వామి, ఎడిఎ బి.రాజగోపాల్, ఎంఎఒ ఎస్.స్వర్ణలత పరిశీలించారు. వీరి వెంట సర్పంచ్ వి.ఆఫీసురావు, సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్‌కుమార్ ఉన్నారు.

సోంపేట : మండలంలోని గొల్లగండి, రుషికుద్ద, పలాసపురం, బారువపేట, బెంకిలి ముంపు పంట పొలాలను ఎఒ బి.నరసింహమూర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు బాలకృష్ణ, రాజు, వ్యవసాయ సహాయకులు శంకర్, మౌనిక పాల్గొన్నారు.

బూర్జ : తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. నదీతీర గ్రామాలైన మామిడివలస, గంగంపేట, బూర్జ, వావాం, అల్లిన గ్రామాల్లో సుమారు 388 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైందని మండల వ్యవసాయ విస్తరణ, వ్యవసాయ శాఖ అధికారిని డి.ఉషారాణి తెలిపారు. పొలాల్లో ఉన్న నీరు నాలుగు, ఐదురోజుల్లో బయటకు వెళ్తే పంటకు నష్టం తప్పుతుందని లేనిపక్షంలో పంట కుళ్లిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలను సందర్శించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఆమెతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై రగడ

మాట్లాడుతూ బైరాగినాయుడు

ప్రజాశక్తి- పోలాకి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా సరఫరా లేక అల్లాడిపోయారని, ఇటువంటి దారున పరిస్థితి ఏనాడు ఎరగమని సర్పంచ్‌లు, ఎంపిటిసి రగడ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముద్దాడ దమయంతి అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖల వారీగా చేపట్టిన సమీక్షలో వ్యవసాయశాఖ పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది యూరియా రైతు సేవా కేంద్రాలకు కేటాయించడంలోనూ, పంపిణీలోనూ అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. అధికార పార్టీ వారికి టోకెన్లు ఇచ్చారని, మిగిలిన రైతాంగాన్ని పట్టించుకోలేదని వాపోయారు. ప్రభుత్వం ఇటీవల విడుదలైన తల్లికి వందనం ద్వారా డబ్బులు చాలా మందికి పడలేదని, వాటిని సంబంధించిన అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు మాట్లాడుతూ సమస్యలు ఉన్నాయి కానీ, సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. మండల అభివృద్ధికి అందరమూ కలిసి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కోట అప్పారావు, ఎంపిడిఒ జి.రవికుమార్, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి పద్మావతి, సూపరింటెండెంట్ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కరకట్టలకు దిక్కు లేదు... ఎయిర్‌పోర్టా?

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

వంశధార ఉగ్రరూపంతో నదీతీర గ్రామాల ప్రజలు కంటి మీద కునుకులేకుండా గడిపారు. ఐదేళ్ల తర్వాత వంశధారలో అత్యధికంగా 1.04 లక్షల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమేణా శాంతించడంతో ప్రజలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మొదటి ప్రమాద హెచ్చరికకే కొత్తూరు, హిరమండలం మండలాలోని పలు గ్రామాలు వంశధార ఉధృతితో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పొలాల్లోకి వదర నీరు ముంచెత్తడంతో వరి, ఇతర పంటలు నీట మునిగాయి. ఇక వంశధార నదీ తీర మండలాలైన ఎల్‌ఎన్‌పేట, సరుబుజ్జిలి, జలుమూరు, గార తదితర మండలాల్లోని గ్రామాల ప్రజలూ భయం గుప్పిట్లోనే కాలం గడిపారు. అటు నాగావళి నదీ తీర మండలాలైన బూర్జ, ఆమదాలవలస గ్రామాలనూ నాగావళి వరద తాకింది. పొలాలను వరద నీరు ముంచెత్తింది. వంశధారలో 40 వేలు క్యూసెక్కుల వరద నీరు, నాగావళిలో 60 వేల క్యూసెక్కులు వరద చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. మొదటి ప్రమాద హెచ్చరికకే కొన్ని గ్రామాలను వరద నీరు చుట్టుముట్టడం, పంటపొలాలు నీట మునగడం ఇవి ఏటా పునరావృతమవుతూనే ఉన్నాయి. కొత్తూరు మండలంలోని పెనుగోటివాడ, మాతల, నివగాం, సోమరాజపురం, ఆకులతంపరలో పొలాలు ముంపునకు గురవుతున్న పరిస్థితి ఏటా సంభవిస్తూనే ఉంది. నాగవళి నదిలో వరద ప్రవాహ తీవ్రత పెరిగితే నదీ తీర గ్రామాలైన బూర్జ మండలం బూర్జ, వైపర్త, కిలంత్రి, అల్లెన, జి.డి.పురం, కాఖండ్యాం, వావాం, ఉవ్వపేట, చినలంకాం, లాభం, నారయణపురం, గుత్తావల్లి గ్రామాలు, పొలాలు ముంపునకు గురవడం సర్వసాధారణమైపోయింది. ఆమదాలవలస మండలం కలివరం, శ్రీకాకుళం మండలం శాంతినగర్ కాలనీ ప్రాంతాల్లోని నాగావళి గట్లు తీవ్రంగా కోతకు గురవడం అనేక సందర్భాల్లో చోటు చేసుకుంది. వరద రక్షణకు నిర్మించాల్సిన కరకట్టలను నిర్మించకపోవడం నదీ తీర గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. ప్రజల కష్టాలకు, ఇబ్బందులకు మూడు పార్టీల పాపమూ ఉంది. కరకట్టల పనులను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో పూర్తి చేయలేకపోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం రూ.1055 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇచ్చినా కరకట్టలను నిర్మిచడానికి ఐదేళ్లు సరిపోలేదు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కరకట్టల నిర్మాణానికి అధికంగా ఖర్చు అవుతుందనే ఉద్దేశంతో పనులను రద్దు చేసింది. వంశధార, నాగావళి నదీ తీరం వెంబడి అధిక ముంపు తీవ్రత ఉన్న ప్రాంతాల్లో కరకట్టలు కట్టేందుకు ప్రతిపాదనలను స్వీకరించి వాటికి ఆమోదం తెలపకుండా ఐదేళ్లు గడిపేసింది.

రాష్ట్ర విభజన తర్వాత రెండో సారి అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కరకట్టల ఊసే ఎత్తడం లేదు. బడ్జెట్‌లో రూపాయీ కేటాయించలేదు. వరద రక్షణ గోడలు నిర్మించి తమ గ్రామాలను ముంపు బారి నుంచి కాపాడాలంటూ ప్రజలు మొరపెట్టుకుంటున్నా నేతలు వినే పరిస్థితి కనిపించడం లేదు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూస్తున్న ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు వరద ముంపు సమస్యలను వివిధ వేదికలపై ప్రస్తావిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తలుచుకుంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని ప్రజలు అనుకుంటున్నారు. కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మూడు సార్లు ఎంపీగా గెలవగా, రెండు సార్లు టిడిపి ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉంది. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఐదు సార్లు ఎమ్మెల్యే కాగా, రెండు సార్లు టిడిపి హయాంలో మంత్రిగా పనిచేశారు. వీరిద్దరూ కలిసి సిఎం చంద్రబాబు దృష్టికి ఏ ఒక్క రోజు తీసుకు వెళ్లినా కరకట్టలకు నిధులు వచ్చేవి. ప్రజలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులు, వారి కష్టాలను తీర్చే కరకట్టల పనులకు నిధులు తీసుకురాలేని మంత్రులిరువురు జిల్లాలో ఎయిర్‌పోర్టు నిర్మించి అభివృద్ధి చేస్తామంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. పచ్చని పంట పొలాల్లో ఎయిర్‌పోర్టు నిర్మిస్తే తమ బతుకులు నాశమవుతాయని, దానిని నిర్మించొద్దంటూ ప్రజలు వ్యతిరేకిస్తుంటే అక్కడ ఎలాగైనా నిర్మించేందుకు కంకణబద్ధులైన ఇరువురు మంత్రులకు వరదలతో ఏటా కష్టాలు పడుతున్న ప్రజలకు మేలు చేద్దామన్న భావన రాకపోవడం విచారకరం.

IN THE HON'BLE COURT OF JUDGE ADDL FAMILY COURT AT VISAKHAPATNAM
O.P NO. 1873/2024
Between
Rajana Suneetha W/o Rajana Siva
Residing at, Door No. 44-35-20/B/1
Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam-530016. ....Petitioners
And
Rajana Siva, S/o Lakshmana Rao residing at, Block No.10, First Floor Opposite Sai Giri Temple, Vambay Colony, Srikakulam-532001. ....Defendants
NOTICE
To
Rajana Siva, S/o Lakshmana Rao
Hindu, Aged 32 years, residing at, Block No.10, First Floor, Opposite Sai Giri Temple, Vambay Colony, Srikakulam.
Please take notice that the above named Petitioner has instituted the above FCOP for Divorce against you and the same stands posted to **27-11-2025** at 10.30AM for your appearance. On that day you are personally or through Advocate attend before the Honourable court at 10.30AM failing which the matter will be heard and determined in your absence exparte as per law.
A.N. MURALI KRISHNA, Advocate
Visakhapatnam, Mobile No. 9247102889

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సోంపేట
E.P 3/2017 in O.S 8/2015
బహిరంగ వేలం ప్రకటన
కొండ శివకుమార్ ... D.Hr. / వాది
మరియు
కొండ అన్నపూర్ణ ... J.Dr. / వాది ప్రతివాది
ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి పై నెంబరు గల దావాలో పరిహారార్థము డిక్రీ అయిన సొమ్ము వడ్డీ మరియు ఖర్చులతో రాబెట్టే నిమ్మితము పై సుదహరించిన డిక్రీ హోల్డర్ పైన పేర్కొన్న న్యాయ స్థానంలో పై నెంబరు గల E.P 3/2017 దాఖలు చేసినందున శ్రీ కోర్టు వారు **తే 08-10-2025 దీన ఉదయం గం॥ 10-30 ని॥ల నుండి సాయంత్రం గం॥ 5-00** మధ్య కాలంలో బహిరంగంగా పైన ఉదహరించిన కోర్టు ఆవరణలో వేలం వేయబడును.
కావున సదరు వేలములో పాల్గొనవలసిన వారు ఆ సమయంలో వేలంలో పాల్గొనవచ్చునని ఇందు మూలంగా తెలియపర్చడమైనది. షెడ్యూలు ఆస్తి వివరములు శ్రీ కోర్టువారి సెంట్రల్ నాజరు వారి ఆఫీస్ నందు కానీ మరియు డిక్రీ హోల్డర్ వారి తరుపు వకీలు ఆఫీసు నందు కానీ దొరుకును.
షెడ్యూల్ ఆస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం, సోంపేట సబ్‌రిజిస్టర్ ఇలాకా, జలంత్ర హరిజన వీధి, దక్షిణ శ్రేణిలో నిర్మితమైన డాబా ఇంటి డోర్ నెం. 6-191, తూ॥ ప॥ : 5 1/2 అడుగులు ఉ॥ ద॥ లకు : 15 అడుగులు డాబా ఇంటికి హద్దులు :
తూర్పు : కొండ పార్వతి వారి ఇల్లు
దక్షిణ : ఇంటి పెరడు
పశ్చిమ : జారు కమల గారి డాబా ఇల్లు
ఉత్తర : వీధి రాజమార్గం.
Amin Value Rs.4,000,00/- D.Hr. Value Rs.3,00,000/-
దుప్పల చలపతిరావు
న్యాయవాది, సోంపేట
సెల్: 9440955049

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT SOMPETA O.S: 5/2025
Between:-
Andhavarapu Srinivasa Rao ...Plaintiff
And :-
1. PSRK Real Estate and Developers Pvt Ltd. Represented by its Managing Director, Parimilla Korlayya
2. Jinaga Gangayya
3. Pedada Eswara Rao ...Defendants
NOTICE
To:
D-1: PSRK Real Estate and Developers Pvt Ltd. Represented by its Managing Director, Parimilla Korlayya, Son of Gurumurty, aged about 43 years, Business Permanent R/at Door No: 1-129, Parimilla street, Manchi Neellapeta village, Lakshmidevi post, Vajrapukothuru Mandalam, Srikakulam district. Presently residing at Flat No. 5088, 8th Floor, MVV City, Madhurawada, P.M.Palem, Visakhapatnam Rural & District. Aadhar NO.: 8699 2305 7442 Ph: 8759839999
Please take notice that the above matter was filed by the above plaintiff against the Defendants for the specific performance of registered possessory sale agreement dated 10-03-2023 executed by your company in favour of the plaintiff. The plaintiff filed process to serve summons on you by the order of the Honourable court for several times. But returned the said summons un-served. Hence, the Honourable court was pleased to ordered to serve the summons by way substitute service i.e., by way of publication in Prajasakti daily news-paper, at Visakhapatnam Rural and also at Vajrapukothuru Mandalam of Srikakulam district and posted the above matter to **10-10-2025** for your appearance for filing your objections if any in person or through council on that day by **10:30 AM.** Otherwise, the Honourable court will decide the above matter behind back of you basing on the material on record in your absence. Hence, this notice.
(By order of the Honourable Court)
SUVVARI THAVITI NAIDU
Advocate,
Srikakulam, Mob: 9440115704.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT SOMPETA I.A: 123/2025 in O.S: 5/2025
Between :-
Andhavarapu Srinivasa Rao ...Petitioner/ Plaintiff
And :-
1. PSRK Real Estate and Developers Pvt Ltd. Represented by its Managing Director, Parimilla Korlayya
2. Jinaga Gangayya
3. Pedada Eswara Rao ...Respondents/ Defendants
NOTICE
To:
R-1: PSRK Real Estate and Developers Pvt Ltd. Represented by its Managing Director, Parimilla Korlayya, Son of Gurumurty, aged about 43 years, Business Permanent R/at Door No: 1-129, Parimilla street, Manchi Neellapeta village, Lakshmidevi post, Vajrapukothuru Mandalam, Srikakulam district. Presently residing at Flat No. 5088, 8th Floor, MVV City, Madhurawada, P.M.Palem, Visakhapatnam Rural & District. Aadhar NO.: 8699 2305 7442 Ph: 8759839999
Please take notice that the above matter was filed by the above Petitioner/ plaintiff for the specific performance of registered possessory sale agreement dated 10-03-2023 executed by your company in favour of the plaintiff and the Honourable Court was pleased to pass ad-exparte interim injunction in favour of the petitioner/plaintiff and against the respondent/ defendants. The petitioner/ plaintiff filed the process to serve Notice on you by the order of the Honourable court for several times. But returned the said notice un-served. Hence, The Honourable court serve the notice by way of substitute service i.e., by way of was pleased to ordered to publication in Prajasakti daily news-paper, at Visakhapatnam Rural and also at Vajrapukothuru Mandalam of Srikakulam district and posted the above matter to **10-10-2025** for your appearance for filing of your counter if any in person or through council on that day by **10:30 AM.** Otherwise, the Honourable court will decide the above I.A. behind back of you basing on the material on record in your absence. Hence, this notice.
(By order of the Honourable Court)
SUVVARI THAVITI NAIDU
Advocate,
Srikakulam, Mob: 9440115704.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఫ్యాప్టో నాయకులు

7న 'చలో విజయవాడ'

ప్రజాశక్తి- కొత్తూరు

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 7న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ఫ్యాప్టో ఆధ్వర్యాన పాధ్యాయులు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నుంచి అంబేద్కర్ కూడలి వరకు శనివారం భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు అవుతున్నా.. ఉపాధ్యాయుల సమస్యలు ఒక్కటీ పరిష్కరించలేదన్నారు. తక్షణమే 12వ పిఆర్‌సి కమిటీని నియమించాలన్నారు. మధ్యంతర భృతిని తక్షణమే ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను విడుదల చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. బకాయిపడిన ఇతరత్రా ఎరియర్స్‌ను చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు దండు ప్రకాశరావు, కె.శాంతారాం, కె.విజయకుమార్, వి.మధుసూదనరావు, ఆర్.ఆర్.ఎం.కొండలరావు, గౌరీశంకర్, పి.బాలరాజు, టి.రవి, ఎం.లోకేష్, చంద్రమౌళి, రమణమూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు

'ఇంజినీరింగ్ గ్రాఫిక్స్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.రఘువీర్ 'ఇంజనీరింగ్ గ్రాఫిక్స్' పుస్తకాన్ని రచించారు. దీనిని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు గ్రాఫిక్స్‌లో పునాదిగా బలపడే విధంగా ఈ పుస్తకం ఉపకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రాథమిక సూత్రాలు, ప్రొజెక్షన్లు, సెక్షన్లు, అభివృద్ధులు వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించడం ఈ పుస్తక ప్రత్యేకతగా భావించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, బోధన, బోధనేతరా సిబ్బంది పుస్తక రచయితను అభినందించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

కార్యకర్తలకు అండ

ప్రజాశక్తి- లావేరు

కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు వైసిపి కార్యకర్తలు గురైన వారికి పార్టీ అండగా ఉంటుందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్‌ఛార్జి గొర్లె కిరణ్ కుమార్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని లావేరు, వెంకటాపురం, పెదలింగాలవలస, పోతయ్య వలస తదితర పంచాయతీల్లోని వైసిపి కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అధికార పార్టీ ఎటువంటి ఇబ్బందులకు గురిచేసినా పార్టీ విడుదల చేసిన యాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా సేవలు వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు దన్నాన రాజనాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, సర్పంచ్ బొంతు ఎల్లం నాయుడు, బురాడ చిన్నారావు, గొర్లె సూర్యప్రకాశరావు, దన్నాన సీతరాం, హరి, లంకలపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆహారాన్ని అందిస్తున్న శ్రీనివాసరావు

వరద బాధితులకు ఆహారం సరఫరా

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని ఉయ్యాలపేట వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షం మూలంగా రహదారి దెబ్బతింది. దీంతో గ్రామం చుట్టూ చండమ్మ గడ్డ నీరు చేరింది. దీనివల్ల ఊరు నుంచి బయటకు వెళ్లలేని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు పి.శ్రీనివాసరావు ఆధ్వర్యాన రెవెన్యూ అధికారుల సూచనలు మేరకు శనివారం రాత్రి భోజనాలను ఏర్పాటు చేశారు. ఊరి నుంచి రోడ్డుకు చేరాలంటే తెప్పలను ఆశ్రయించాల్సి ఉంది.

రూ.లక్ష విరాళం

సంతబొమ్మాళి: మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982లో పదో తరగతి పూర్తిచేసిన బృందావనం గ్రామానికి చెందిన అప్పిని సోమేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి చేశారు. పాఠశాలకు రుణం తీర్చేందుకు రూ.లక్ష చెక్కును ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్నకు అందజేశారు. ఈ సహాయం స్ఫూర్తిదాయకమని, పాఠశాల చరిత్రలో అపూర్వ ఘట్టమని, పూర్వ విద్యార్థులకు ఆదర్శమని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.

చెక్కు అందజేస్తున్న సోమేశ్వరరావు

నీట మునిగిన పంట పొలాలు

లక్కుపురం, పనుకుపర్త మధ్య నీట మునిగిన వరి పంట

ప్రజాశక్తి- బూర్జ

అకాల వర్షం అన్నదాతను నిండా ముంచింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలుకొని నేటివరకు కష్టాలు చవి చూశామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు ఆరుగాలం సాగునీరు మరోవైపు అందని విత్తనాలు, ఎరువులతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామని రైతులు వాపోయారు. చివరకు వెన్నుదశలో ఉన్న పంట ఇలా అకాల వర్షానికి మునిగిపోయిందని రైతులకు వాపోతున్నారు. ప్రస్తుతం నాగావళి నది పరవళ్లు తొక్కుతోందని ఇలాగే కొనసాగితే తాము పూర్తిగా నష్టపోయే పరిస్థితి తయారవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని మండలంలోని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

కూటమి ప్రభుత్వంతో సంక్షేమం

ఆమదాలవలస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కూటమి ప్రభుత్వంలో అన్ని తరగతులకు సంక్షేమం అమలవుతుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ఇచ్ఛాపురంలో నియోజకవర్గ స్థాయిలో ఆటోడ్రైవర్ల సంక్షేమ పథకాన్ని శనివారం ప్రారంభించారు. బుందుగా లొద్దపుట్టి నుంచి ఆటోలతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్ స్వయంగా ఆటో నడపడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో 1083 మందికి ప్రభుత్వం అమలు చేస్తున్న డ్రైవర్ల సంక్షేమ పథకం కింద రూ.15 వేలు చొప్పున చెక్కును ఆటో యూనియన్ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు ప్రగతి పథంలో తీసుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, రవాణాశాఖ అధికారి అర్.గోవిందరాజు, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎఇ రామారావు, టిడిపి నాయకులు లోపింటి పద్మనాభం, పత్రీ తవిటయ్య, కామేశ్వరరావు, కోటేశ్వరరావు, లీలారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ మణి చంద్ర ప్రకాశ్, నందికి జాని, కాళ్ల జయదేవ్, కాళ్ల దిలీప్ కుమార్, ఆటో యూనియన్ నేతలు ఎర్రయ్య, గోపాల్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నరసన్నపేట : నరసన్నపేటలో ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా యూనియన్ నాయకులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చెక్కులను అందజేశారు. ఈ మేరకు ఆటోడ్రైవర్ల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక టిడిపి కార్యాలయం ఆవరణలో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటి ఆటో కార్మికులకు ప్రభుత్వం అందించిన ఆటోడ్రైవర్ల సేవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆటోడ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే ఖాకీ దుస్తులు దరించి ఆటోను స్వయంగా నడిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు, కార్యక్రమంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, బిసిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాస్, పిసిఎంఎ ప్రధాన కార్యదర్శి టంకాల రవిశంకర్ గుప్తా. ఆటో కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పలాస : ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే శిరీష

ఇచ్ఛాపురం : ఆటో నడుపుతున్న ప్రభుత్వ విప్ అశోక్

ఆమదాలవలస: ఉపాధి కల్పన ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లను సన్మానించారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పేడాడ సూరపు నాయుడు, పేడాడ రామ్మోహనరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర టిడిపి నాయకులు మొదలవలస రమేష్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్య నారాయణ, ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ చాపర సుధాకర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, టిడిపి నాయకులు ఆనెపు రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. సీనియర్ ఆటో కార్మికులకు సన్మానం చేశారు. ఆటోలను నడుపుతూ ర్యాలీగా ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణం వరకు ఆటోను ఎంపీ, ఎమ్మెల్యే స్వయంగా నడిపారు. కార్యకమంలో నాలుగు మండలాల ఆటో డ్రైవర్లు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

శ్రీకాకుళం సిటీ: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన కాంపు కార్యాలయంలో శనివారం రూ.10 లక్షలు సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. సోంపేటలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శశికళ భర్త రమణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా సిఎం సహాయనిధి సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

ప్రజాశక్తి- బూర్జ

అన్నదాతను అన్నివిధాలుగా ఆదుకుంటాం. ఆందోళన పడొద్దని ఎమ్మెల్యే కూన రవికుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు కారణంగా మండలంలోని అల్లినతో పాటు నాగావళి నదీతీర గ్రామాల్లో ముంపునకు గురైన భూములను శనివారం పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. అల్లిన గ్రామ సమీపంలో అర్థాంతరంగా ఉన్న కరకట్టను పూర్తి చేయాలని ఫోన్‌లో ఇరిగేషన్ శాఖ ఎఇ బాలయ్యను ఆదేశించారు. ముఖ్యంగా ఒనిగడ్డ ఛానల్ వద్ద పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో నీరు రహదారిపైన ప్రవహిస్తుందని అక్కడ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ధ్వంసమైన రహదారులను పరిశీలించి రహదారులు పరమ అధ్వానంగా ఉన్నాయని, వీలైనంత త్వరగా గోతుల్లేని రహదారులుగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందజేస్తుందని హామీ ఇచ్చారు. వరద బాధితులకు అవసరమైన ఆహారం, తాగునీరు, వైద్యసేవలను తక్షణమే అందజేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకున్నా సహించేది లేదని హెచ్చరించారు. ఆయనతో పాటు టిడిపి మండల అధ్యక్షుడు వి.రాంజి, వారాల రాంబాబు, వైకుంఠరావు, తహశీల్దార్ వై.వి పద్మావతి, వ్యవసాయ శాఖ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నదీతీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పలాస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి- పలాస

పేద, మధ్యతరగతి సామాన్య ప్రజలకు జిఎస్‌టి తగ్గింపు సూపర్ గిఫ్ట్ అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, వ్యాపారులకు కొత్త జిఎస్టిఇ అమలుపై శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ రూ.15 వేలు ప్రయోజనం చేకూరే విధంగా కేంద్రం కొత్త జిఎస్‌టి ప్రవేశపెట్టిందన్నారు. 375 రకాల వస్తువలపై ఎస్‌సిటి తగ్గుతుందన్నారు. సమావేశంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పిసిఎంఎ ప్రధాన కార్యదర్శి టంకాల రవిశంకర్ గుప్తా, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు పాల్గొన్నారు.

నందిగాం : మండల పరిషత్ కార్యాలయంలో డిటి వి.శంకరరావు ఆధ్వర్యాన జిఎస్‌టి తగ్గింపు ధరలపై శనివారం అవగాహన కల్పించారు. అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ చంద్రశేఖరరావు పాల్గొని మాట్లాడుతూ జిఎస్‌సి తగ్గింపు ధరలకే వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జి.నరసింహులు, మండల పరిషత్ ఎఒ పార్వతీశం, వెలుగు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ తమ్మినేని రవి ఆధ్వర్యంలో జిఎస్‌టి 2.0 అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం ఆవరణలో ఆప్కో వస్త్రాలు, ఆర్కే సోలార్ టెక్ సొల్యూషన్స్ ఉమ్మడి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎస్‌టి ధరలు తగ్గుదలతో ప్రజలకు డబ్బులు ఆదా అవుతాయన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో భాగంగా ఖాదీ, హ్యాండ్లూమ్ వస్త్రాలపై తగ్గిన జిఎస్‌టి ధరల వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రోణంకి వెంకటరావు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జిఎస్‌టి అవగాహన శిబిరాన్ని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వడ్డాది శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి డి.విజయకుమార్, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

భానుకు అభినందనలు

పోలాకి: మండలంలోని ఈదులవలస ఎపి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అండర్-19 రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో లాంగ్ జంప్, డిస్కస్ త్రో డి.భాను విజేతగా నిలిచింది. ఈ మేరకు ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ, స్కూల్ విద్యా కమిటీచైర్మన్ ఎర్రయ్య, పీడీ నీలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫసల్ బీమాపై అవగాహన

మాట్లాడుతున్న భవానీశంకర్

సోంపేట: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మండలానికి కేటాయించిన పంట కోత ప్రయోగాలు గడువు సమయంలోగా వంద శాతం కచ్చితంగా పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భవానీశంకర్ అన్నారు. సోంపేటలో రెవెన్యూ అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎఒ నరసింహమూర్తి మాట్లాడారు. పంట కోత ప్రయోగాలు ఆవశ్యకత పంటల బీమాకు ధాన్యం కొనుగోలుకు జాతీయ స్థూల ఆదాయం గణనకు ఎంతో ఉపయోగమని తెలియజేశారు. పంట కోత ప్రయోగాలకు సంబంధించి పొలం ఎంపికను ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సహాయ గణాంక అధికారిని రమ్య పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్ బాలరాజు

కబడ్డీ విజేత బాహడపల్లి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని అమలపాడులో విజయదశమి సందర్భంగా డివోషనల్ గ్రూపు సౌజన్యంతో శ్రీకాకుళం కబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యాన నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన కబడ్డీ పోటీలో బాహడపల్లి విజేతగా నలిచింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి 32 జట్లు పోటీల్లో పాల్గొనగా ఫైనల్స్ బాహడపల్లి, ఎల్.కొత్తూరు నిలిచాయి. ఇరు జట్లు మధ్య పోటీ ఉత్కంఠంగా సాగింది. నువ్వా, నేనా అన్నట్టుగా తలపడగా చివరకు బాహడపల్లి మూడు పాయింట్లు తేడాతో విజేతగా నిలిచింది. విజేతకు వరుసగా రూ.10 వేలు నగదు, బాహుబలి ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎల్.కొత్తూరుకు రూ.7 వేలు నగదు, షీల్డు, తృతీయ స్థానంలో ఉమ్మడిగా నిలిచిన తాలభద్ర, అమలపాడు జట్లకు చెరో రూ.5 వేలు, షీల్డు అందించారు. బెస్ట్ రైడర్‌గా పవన్, బెస్టు డిఫెండర్ కిరణ్, బెస్టు ఆల్ రౌండర్లు జి.మురళి, డి.మురళిలను ఎంపిక చేశారు. వారికి నగదు, షీల్డు బహుతులను సర్పంచ్ రత్నం బాలరాజు, మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖారావు అందజేశారు. అంతకుముందు గ్రామానికి చెందిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో గెలుపొందిన, హర్ష చరణ్ టీమ్‌లకు పెద్దలు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూత్ లీడర్ డి.ఆర్.ఢిల్లీరావు, కారాడ గిరిబాబు, దున్న పెంటారావు, డివోషనల్ గ్రూపు ప్రతినిధులు, రిఫరీలు సాగర్, లోకేశ్వరరావు, కోటి, హరి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

శ్రీకాకుళం సిటీ: పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని లయన్ పొన్నాడ రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్‌వాకర్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. నగరాన్ని హరితవనంగా తయారు చేయటం మనందరి బాధ్యతగా భావించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఉన్న నడక సంఘాల నేతలు, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకొని పెద్దఎత్తున మొక్కలు నాటుతూ వాటి సంరక్షణ బాధ్యతలు ఆయా కాలనీవాసులకు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో స్టార్‌వాకర్స్ క్లబ్ కో-ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, లైన్స్‌క్లబ్ ఆఫ్ హర్షవల్లి చైర్మన్ హారికాప్రసాద్, స్టార్‌వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, ఐ.కె రావు, గేదెల లక్ష్మీ, విశ్రాంత వంశధార పర్యవేక్షణ ఇంజినీర్ పి.రంగారావు, చలపాక సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న క్లబ్ ప్రతినిధులు

కొత్తరోడ్డు వద్ద బారులుతీరిన వాహనాలు

ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో?

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకాకుళం జిల్లా కేంద్రం నుంచి ఆమదాలవలస రైల్వేస్టేషన్ వరకు ఉన్న ప్రధాన సిఎస్‌పి రహదారిలో ట్రాఫిక్ కష్టాలు తీరేదెన్నడో అని వాహనదారులు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సుమారు గంట సమయం అటు కొత్తరోడ్డు నుంచి ఇటు దూసి జంక్షన్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో వాహనాలు బారులు తీరాయి. సుమారు ఆరేళ్లగా భారీ గుంతలమయంగా ఉన్న ఈ రహదారిలో రాకపోకలు సాగించిన వాహనదారులు ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై కొంతమంది మృత్యువాత కూడా పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి పనులు పూర్తి చేసినప్పటికీ శ్రీకాకుళం కొత్తరోడ్డు సమీపంలో ఉన్న కల్వర్టు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ప్రతిరోజు వాహనదాలకు ఈ ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో ఉన్న కల్వర్టు ఇరుకుగా ఉండటంతో శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస, కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, పాలకొండ, పార్వతీపురం ప్రధాన ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఇదే రహదారిపై రాకపోకలు అధిక సంఖ్యలో సాగిస్తూ ఉంటాయి. అయితే ఈ కల్వర్టు ప్రాంతంలో ఉదయం, సాయంత్రం వేళల్లో భారీస్థాయిలో వాహనాలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అత్యవసర వాహనాలు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కొని జరగరాని నష్టాలు కూడా జరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు ఈ రహదారి దుస్థితిపై దృష్టి సారించి ప్రయాణికులు, ప్రజల కష్టాలు తీర్చాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఎచ్చెర్ల: మండల పరిధిలో పొన్నాడ బ్రిడ్జి రోడ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ముద్దాడ నవీన్ (19) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు ఆమదాలవలస మండలం కలివరం పంచాయతీ ముద్దాడపేటకు చెందిన నవీన్ గతేడాది పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేశాడు. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటున్నాడు. పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ పోటీ పరీక్షలకు చదువుతున్నాడు. దసరా సెలవులకు విశాఖపట్నం నుంచి స్వగ్రామానికి వచ్చాడు. తన స్నేహితుని ద్విచక్రవాహనం తీసుకొని ఎచ్చెర్ల మండలం పొన్నాడ వైపు వచ్చాడు. రాత్రి 12 గంటల సమయంలో పొన్నాడ నుంచి శ్రీకాకుళం వైపు వస్తుండగా బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.సందీప్ కుమార్. తెలిపారు. చేతికి అందివచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో సత్తయ్య కన్నీరుమున్నీరుగా పిలపిస్తున్నాడు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం

ప్రసాదరావు మృతదేహం

రణస్థలం రూరల్ : మండలంలోని కోష్ట గ్రామం జాతీయ రహదారిపై శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బి.ప్రసాదరావు (68) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోష్టలో ఉన్న తన కుమారుడు బరాటం శ్రీనివాసరావు ఇంటికి శ్రీకాకుళం నుంచి వచ్చారు. ఈ సమయంలో రోడ్డు దాటుతుండగా... గుర్తు తెలియన వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో స్థానికులు 108లో రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతుడు కుమారుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు జె.ఆర్.పురం ఎస్ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు

ఆమదాలవలస : పురపాలక సంఘంలోని 5వ వార్డు సొట్టవానిపేట పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సనపల బాలరాజు తెలిపారు. శనివారం సాయంత్రం ఆ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో అక్కడ చేరుకోగా ఆ సమయంలో రవి ప్రసాద్, ధర్మారావు, కృష్ణారావు, రామ్మోహన్, మోహన్, రామకృష్ణ పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.9050 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభం

నేలకొరిగిన విద్యుత్ స్తంభం

టెక్కలి రూరల్ : టెక్కలి మండలం రావివలసలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ స్తంభం నేలకొరిగింది. ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయానికి వెళ్లే దారిలో పెద్ద చెరువు గట్టుపై ఉన్న విద్యుత్ స్తంభం వర్షాలకు ఒక్కసారిగా పక్కనే ఉన్న పంట పొలాలు వైపు పడిపోయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గండిని పూడ్చివేయిస్తున్న సర్పంచ్ ప్రసాదరావు

గండి పూడ్చివేత

మెళియాపుట్టి: మండలంలోని పరశురాంపురం పంచాయతీ పరిధిలోని నందువలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా స్థానిక చెరువుకు గండిపడింది. దీంతో గ్రామస్తుల్లో ఆందోళన రేకెత్తించింది. పంట పొలాలకు నీరు చేరే ప్రమాదం ఏర్పడింది. స్థానిక సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు శనివారం గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం తక్షణమే చర్యలు చేపట్టి గండిని పూడ్చే పనులను చేపట్టారు. గ్రామస్తుల సహకారం, తాత్కాలిక వనరులను వినియోగించి చెరువులోని గండిని ప్రొక్లెయినర్‌తో పూడ్చివేయించే చర్యలు చేపట్టారు.

ధర్మాన పరామర్శ

బూర్జ: మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ మాతృమూర్తి పీరుకట్ల సుందరమ్మ ఇటీవల మృతి చెందడంతో మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం మండలంలోని రాజుపేట గ్రామంలో విశ్వ ప్రసాద్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అలాగే మండలంలోని కొల్లివలసలో వైసిపి నాయకులు ఎన్.కొండలరావు తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకొని కొండలరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈయనతో ఆమదాల వలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, మామిడి శ్రీకాంత్, వైసిపి మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వంద రోజుల పని కల్పించాలి

పొందూరు: జాబ్‌కార్డును కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి పని కల్పించాలని సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు పేర్కొన్నారు. మండలం పిల్లలవలసలో శనివారం ఉపాధి పనుల కల్పనపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 8 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ గ్రామసభల ద్వారా రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం పలు విభాగాల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి.కృష్ణమూర్తి, కార్యదర్శి ఎం.భవానీ శంకర్, టిఎ నటరాజ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ పోలినాయుడు

మడుగులా మారిన ఎస్‌సి వీధి

మడుగులో అడుగులేస్తున్నాం

కవిటి: మండలంలోని నెలవంకలోని ఎస్‌సి వీధి చినుకుపడితే చిత్తడిగా మారుతోందని, వర్షం వస్తే మడుగులా మారుతోందని వీధి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల కిందట వేసిన సిసి రోడ్డు పూర్తిగా పాడైందని, దీంతో వర్షం వస్తే వీధిలో తిరగడం కష్టంగా మారిందని అంటుని అన్నారు. మొన్న కురిసిన వర్షానికి రోడ్డు మడుగులా మారడమే కాకుండా ఇళ్లల్లోకి నీరు వస్తోందని, ప్రస్తుతం ఆ మడుగులో అడుగులు వేసుకుంటూ వెళ్తున్నామని వారు తెలిపారు. దీనికి తోడు వీధి ప్రారంభంలోని ట్రాన్స్‌ఫార్మర్‌తో అపాయం పొంచి ఉందని, దానికి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. నిత్యం పిల్లలు అదే ప్రాంతంలో ఆటలు ఆడుకుంటూ ఉంటారని వీధి వాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమ వీధికి మెరుగైన రహదారి నిర్మాణంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇటీవల ముగ్గురు జనసేన నాయకులు పార్టీ ప్రతిష్ట దిగజారే ప్రకటనలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇచ్ఛాపురం జనసేన నాయకులు రోకళ్ల భాస్కరరావు, డొక్కరి సోమేష్, చీకటి కృష్ణలు జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఇటీవల కలిసి సమస్యలపై నివేదిక ఇచ్చారని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు వివరించడంలో ఎటువంటి తప్పులేదన్నారు. కానీ జనసేన పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రయత్నం చేయడం సరికాదన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుంగు భాస్కర్‌రెడ్డి, బడే దేవరాజు, పిఎసిఎస్ డైరెక్టర్లు బాసి భారతీరెడ్డి, రాజశేఖర్, పాపారావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబరు దుగాన దివాకర్, మున్సిపాలిటీ నాయకులు ప్రేమ్, శ్యామ్, రుక్మిందర్, కలియా గౌడ అజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దాసరి రాజు

గాలికుంటు వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

పశుపోషకులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు సూచించారు. మండలంలో కొసమాలలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తున్న గాలి కుంటు వ్యాధికి సకాలంలో టీకాలు కచ్చితంగా వేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి రెండుసార్లు ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, గ్రామాలకు పశువైద్య సిబ్బంది వచ్చినప్పుడు కచ్చితంగా టీకా వేయించుకోవాలని కోరారు. నాలుగు మాసాలు పైబడిన దూడలన్నిటికీ టీకా వేసుకుని, మల్ల మళ్లీ ఒక నెల తర్వాత బూస్టర్ డోస్ కచ్చితంగా వేయించుకోవాలన్నారు. మండలంలో 12 వేల పశువులకు టీకాలు లక్ష్యం కాగా , ఇప్పటి వరకు 8,598 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు .ఈ కార్యక్రమం అక్టోబర్ 15 వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వ్యాధి

టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎడి కరుణాకర్

సోకిన పాడి పశువు పాలు గాని ,పాల ఉత్పత్తులు గాని ఎగుమతి చేసుకోవడానికి వీలు లేకుండా పోతాయని చెప్పారు. మాంస ఉత్పత్తులు కూడా గాలి కుంటి వ్యాధి సోకితే ఎగుమతి చేసుకోవడానికి పనికిరాకుండా పోతాయని చెప్పారు. కనుక రాష్ట్ర మరియు జాతీయ స్థూల ఉత్పత్తికి ఎంతో నష్టం కలిగిస్తున్న ఈ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో సోమేశ్వరరావు, పశువైద్య సహాయకులు చలపతి, రమేష్, సంపత్ రావు ,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరిప్రసాద్

మహిళల ఆర్థిక ప్రగతే లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్వయం సహాయ సంఘాలల్లో ఉన్న మహిళల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ అన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయ సంఘాల మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే వ్యాపారానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. మహిళలు తినుబండారాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పచ్చళ్లు, అప్పడాలు వంటి వ్యాపారాలకు ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. జిల్లాలో ప్రతి మండలంలో ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంకు సైతం అవసరం మేరకు ఎటువంటి గ్యారంటీ లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. ప్రతి పేద మహిళా స్వయం సహాయ సంఘంలో ఉండాలని, ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా కేంద్రం మెడికల్ మాఫియాకు నిలయంగా మారిందని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ అన్నారు. నగరంలోని క్రాంతి భవన్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయన్నారు. చాలా ఆస్పత్రుల్లో టెస్టులు, స్కానింగ్ పేరుతో దోపిడి చేస్తున్నారని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు వ్యతిరేకంగా ఆస్పత్రుల్లో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ వైద్యశాఖ అధికారుల్లో స్పందన లేదన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నా సంబంధిత

మాట్లాడుతున్న సంతోష్

అధికారులు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడంలో నిద్రమత్తు విడాలన్నారు. చాలా ఆస్పత్రులు పర్మిషన్లు లేకుండా నడుపుతున్నారని అలాంటి ఆస్పత్రులను అధికారులు సీజ్ చేయాలని లేనిపక్షంలో ఆయా ఆస్పత్రుల వద్ద ధర్నాలు నిర్వహించి పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో వసంతరావు, ముచ్చ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సెంటర్‌ను ప్రారంభిస్తున్న విప్ అశోక్

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ఇచ్ఛాపురంలో ఏర్పాటు చేసిన గూగుల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సెంటర్ యజమాని కె.రామారావు, జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, టిడిపి నాయకులు పత్రీ తవిటియ్య, లోపింటి పద్మనాభం, దక్కత ఢిల్లీరావు, కోటి, నందికి జాని, లీలారాణి, కాళ్ల దిలీప్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

సంతకాలు సేకరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంతకాల సేకరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం నియోజకవర్గ స్థాయిలో ఓట్ చోరీ గద్దిచోడ్ కార్యక్రమాన్ని అంబటి కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్‌డిఎ కూటమి కేంద్రంలో ఓట్ చోరీ ద్వారా అడ్డదారిలో గద్దెనెక్కి దేశ ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగాన్ని అవమానిస్తుందన్నారు. దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. దీనిని దేశపౌరులు ఓటుహక్కును దొంగిలించిన ఎన్‌డిఎ కూటమిని నిల దీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కెవిఎల్ఎస్ ఈశ్వరి, ఆమదాలవలస నియోజకవర్గం కోఆర్డినేటర్ బొచ్చ వెంకటరమణ, ఎచ్చెర్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆబోతుల వెంకటనాయుడు, ముద్దాడ లక్షణ, డిసిసి ప్రధాన కార్యదర్శి సాయిదుల్లా ఖాన్, సొడవరం చంద్రశేఖర్, అప్పారావు, మైలపల్లి చిన్నారావు, మైలపల్లి లక్ష్మణ పాల్గొన్నారు.

వైభవంగా ఘటాల ఊరేగింపు

ఘటాల ఊరేగింపులో గ్రామస్తులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

అమలపాడు గ్రామం భక్త జనసంద్రమైంది. దసరా ఉత్సవాలను పురస్కరంచుకుని శనివారం నిర్వహించిన దుర్గమ్మతల్లి ఘటాల ఉత్సవానికి అశేష జనవాహిన తరలిరావడంతో వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల శరణు ఘోషతో సాగిన ఘటాల ఊరేగింపులో మేళతాళాలతో పగటి వేషాలు, కాళీమాత వేషధారణ, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులోభాగంగా 108 మంది మహిళలు అమ్మవారి ఎరుపు రంగు వస్త్రదారణలో ఘటాలతో ఊరేగింపుగా వచ్చారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఉత్సవం ఆద్యంతం ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ దున్న రత్నం బాలరాజు, కారాడ గిరిబాబు, ఎంపిటిసి దున్న లోకనాథం, దుర్గాదేవి, లేబర్ కమిటీ నాయకులు ఇరోతు అప్పన్న, దున్న రాజులు, ఎ.కూత్యారావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం: యూనియన్ సభ్యులు కేశవరావుకు ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు ఆయనకు రూ.22 వేలు శనివారం ఆర్థికసాయం అందజేశారు. యూనియన్ అధ్యక్షులు రంగాల శ్రీనివాస్‌రెడ్డి, సెక్రటరీ చిలకలపూడి కృష్ణారావు, కోశాధికారి, ధర్మ సాహూ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బూర్జ: మండలంలోని రాజపేటలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్‌ను శనివారం ఎమ్మెల్యే కూన రవికుమార్ పరామర్శించారు. ఇటీవల విశ్వప్రసాద్ తల్లి సుందరమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన స్వగ్రామానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఫ్యాన్ అందించిన గ్రామస్తులు

పాఠశాలకు ఫ్యాన్ వితరణ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బార్లపుట్టుగలోని ఎంపిపిఎస్ పాఠశాలకు స్టాండింగ్ ఫ్యాన్ వితరణగా అందించారు. గ్రామానికి చెందిన ఎలమంచి మోహనరావు, తలగాన రామకృష్ణ సంయుక్తంగా ఈ ఫ్యాన్ అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం జి మురళి, ఎస్.ఎం.సి చైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.